# విశ్వకర్మల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా.. కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా. కార్మిక, గనుల, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :–** విశ్వకర్మల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్మిక, గనుల, భూగర్భ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విశ్వకర్మల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా గురువారం మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విశ్వకర్మల కోసం ఏటీసీల్లో ప్రత్యేక కోర్సులు ప్రారంభించేలా సిఫారసు చేస్తామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకంలో విశ్వకర్మలకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని వృత్తి నైపుణ్యాలను మరింత పెంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ మెంచు నగేష్, ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్, వైస్‌చైర్మన్ దొంతి నరేష్‌గౌడ్, కౌన్సిలర్ శివరామకృష్ణ, పంచాయతీరాజ్ ఎస్ఈ నర్సింలు, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇన్‌స్పెక్టర్ మహేష్, విశ్వకర్మ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు పూనా రవిచారి, శ్రీనివాస్‌చారి, సంగయ్యచారి, శంకర్ దయాల్‌చారి,మిన్పూర్ శ్రీనివాస్‌చారి, నరసింహచారి, వేణుచారి, కరాటే నగేష్‌చారి, రాచపల్లి శ్రీనివాస్‌చారి, ప్రవీణ్‌చారి, మహేశ్వరాచారి, నవీన్‌చారి, చదువుల యాదగిరి, లక్ష్మీకాంతం చారి, సత్యనారాయణచారి, శంకరయ్యచారి తదితరులు పాల్గొన్నారు. అలాగే విశ్వకర్మ సంఘాల సభ్యులు, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, గంగాధర్, అశోక్, శ్రీనివాస్ చౌదరి, బాని తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన వేళ పిల్లల భద్రతపై శ్రద్ధ నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :–** వినాయక నిమజ్జనాల సందర్భంగా తల్లిదండ్రులు పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన ద్వారా సూచించారు. పిల్లలను చెరువులు, బావులు, కాలువలు, ఇతర నీటి వనరుల వద్దకు ఒంటరిగా వెళ్లనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిమజ్జన ప్రాంతాల్లో పిల్లలను తమ వెంట ఉంచుకోవాలని, నీటి లోతు తెలియని ప్రాంతాల్లోకి వెళ్లకుండా చూడాలని తెలిపారు. ఈత రాని వారు నీటిలోకి దిగవద్దని, పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటి వెళ్లకుండా సహకరించాలని ఎస్పీ సూచించారు. శోభాయాత్రలో పాల్గొనే భక్తులు పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలను నిర్దేశిత ప్రాంతాల్లోనే పార్కింగ్ చేయాలని కోరారు. వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు పోలీసులతో సమన్వయం చేసుకుని నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని ఎస్పీ కోరారు.

## (ఎస్ఐఆర్)అనంతరం( బిఎల్ ఓ)లకు నోటీసుల పంపిణీపై సమీక్షా సమావేశం...



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** ఘట్‌కేసర్ సర్కిల్--6, ఉప్పల్ జోన్ నాగారం డివిజన్ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ అనంతరం బి ఎల్ ఓ ల ద్వారా నోటీసుల పంపిణీపై సమీక్షా సమావేశం 17.09.2026 తేదీన నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, సిబ్బంది మరియు(బి ఎల్ ఓ) పాల్గొన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు అందించాల్సిన నోటీసులను సకాలంలో, క్రమబద్ధంగా మరియు ప్రతి సంబంధిత వ్యక్తికి చేరే విధంగా పంపిణీ చేయాలని బి ఎల్ ఓ లకు సూచించారు. ప్రతి బి ఎల్ ఓ తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ పరిధిలో నోటీసుల పంపిణీని పూర్తి చేసి, నోటీసు అందజేసిన వివరాలు, స్వీకరణ సంతకాలు మరియు సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. నోటీసు అందుబాటులో లేని వ్యక్తులకు సంబంధించి నిబంధనల ప్రకారం అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని, పంపిణీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి అన్ని బి ఎల్ ఓ లు సమన్వయంతో పనిచేసి, నోటీసుల పంపిణీ పురోగతిని సంబంధిత అధికారులకు నివేదించాలని అధికారులు సూచించారు.

## రూ.1.60 కోట్ల నిధులతో బోయిన్‌పల్లి మార్కెట్‌లో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /.** శంకుస్థాపన చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, యంపీ ఈటెల, బోర్డు నామినేటెడ్ మెంబర్ నర్మద మల్లికార్జున్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి మార్కెట్ అభివృద్ధిలో భాగంగా రూ. 1 కోటి 60 లక్షల నిధులతో నిర్మించనున్న నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మల్కాజ్ గిరి యంపీ ఈటెల రాజేందర్, నామినేటెడ్ సభ్యురాలు శ్రీమతి భానుక నర్మద మల్లికార్జున్ తో పాటు కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. మార్కెట్‌లో వ్యాపారులు, వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు, స్థానిక వ్యాపారులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నిధులు మంజూరుకు సహకరించిన మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గార్లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు శ్రీమతి భానుక నర్మద, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ కార్యదర్శి వెంకటేష్, మార్కెట్ యార్డు కమీషన్ ఏజెంట్స్‌అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను చేరువ చేయాలనే సంకల్పంతో...

**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /** .పార్లమెంట్ పరిధిలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్, తిరుమలగిరిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ గోపు రమణారెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు సందర్శించారు. ఈ సేవా కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు. సుమారు 200 మందికి పైగా ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని ఉచిత వైద్య సేవలను పొందారు. ప్రధానంగా బీపీ , షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలతో పాటు, అవసరమైన వారికి ఈసీజీ (ఈసీజీ ) పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. నిపుణులైన వైద్యుల సూచనల మేరకు రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. పెద్ద సంఖ్యలో హాజరైన సీనియర్ సిటిజన్లు ఒకే వేదికపై ఉచిత వైద్య పరీక్షలు, ఈసీజీ సేవలతో పాటు మందులు కూడా లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రజా ఉపయోగకర కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు దేశవ్యాప్తంగా తీసుకువచ్చిన 'ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన' (చపీఎంబీజేపీ ) పథకం, పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యంత నాణ్యమైన మందులను తక్కువ ధరకే అందజేయాలనే గొప్ప లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడుతోంది. బ్రాండెడ్ మందుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న ఈ రోజుల్లో, కార్పొరేట్ కంపెనీల మందులతో సమానమైన నాణ్యత కలిగిన జెనెరిక్ (జనరిక్ ) మందులను జన ఔషధి కేంద్రాలు 50% నుండి



80% వరకు తక్కువ ధరకే అందిస్తున్నాయి. దీనివల్ల ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో (బీపీ, షుగర్, గుండె జబ్బులు మొదలైనవి) బాధపడుతున్న సామాన్యులకు మందుల ఖర్చు విపరీతంగా తగ్గి, వారి కుటుంబాలకు ఆర్థిక భారం తొలగిపోతోంది. దేశవ్యాప్తంగా వేలాది కేంద్రాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు ప్రాణదాతగా నిలుస్తున్న ఈ జన ఔషధి పథకం, దేశ వైద్య రంగానికి ఒక మైలురాయిగా నిలిచింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమంగా నిర్వహించడం ఎంతో అభినందనీయం. ముఖ్యంగా పేదలు, మధ్యతరగతి కుటుంబాలు మరియు సీనియర్ సిటిజన్లకు ఆరోగ్య సేవలను అందించడం గొప్ప సామాజిక బాధ్యత. ప్రజల ఆరోగ్యవే నిజమైన సంపద. ఒక వ్యక్తికి సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించి, అవసరమైన మందులు అందించడం ద్వారా వారి కుటుంబానికి ఎంతో మేలు చేసినట్టే. జన ఔషధి కేంద్రాల ద్వారా సామాన్యులకు తక్కువ ధరకే నాణ్యమైన మందులు అందుబాటులోకి రావడం మోదీ గారి దూరదృష్టికి నిదర్శనం. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా చక్కటి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన గోపు రమణారెడ్డి చొరవను మరియు ప్రజా సేవను ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పూర్వ సభ్యులు శ్రీమతి బానుక నర్మద మల్లికార్జున్ గారు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల గుండెల్లో కేసీఆర్‌దే స్థానం!

**తండాల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కృషి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి**





**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :–** గిరిజనుల సంక్షేమం,అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడంతో పాటు గిరిజన రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. గురువారం సుల్తాన్‌పూర్ తండాలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి బిఆర్ ఎస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి, గిరిజన మహిళలతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులకు మహిళలు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. బంజారా సంప్రదాయ నృత్యాల్లో పద్మా దేవేందర్‌రెడ్డి పాల్గొనడంతో తండాలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కేసీఆర్ హయాంలో తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి రహదారులు, తాగునీరు, విద్యుత్తు, విద్య వంటి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గిరిజన విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. సంత్ సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్న ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యమైన విద్యుత్తు అందక పంటలు దెబ్బతింటున్నాయని అన్నారు. తండాల్లో తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంటూ రైతులు, గిరిజనుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్‌పూర్ తండా సర్పంచ్ రమేష్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్యరెడ్డి, పార్టీ నాయకులు ఎం. అంజగౌడ్, సీహెచ్. శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కిష్టయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆరేళ్ల మల్లికార్జున్‌గౌడ్, బట్టి జగపతి, సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ రాజు, నాగపూర్ సొసైటీ చైర్మన్ శ్రీహరి, మాజీ సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు, గిరిజన మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## చేగుంట లో ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవశీ



**చేగుంట వాస్తవ తెలంగాణ 17.09.2026** తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని చేగుంట గ్రామపంచాయతీ దగ్గర తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, హైదరాబాద్ సంస్థాన ప్రజలకు స్వాతంత్ర్యం రాలేదు. నిజాం నవాబు, రజాకార్ల నిరంకుశ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. భారత తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 13 నుండి 17 వరకు జరిగిన ఆపరేషన్ పోలో సైనిక చర్యతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైంది. సెప్టెంబర్ 17 న నిజాం లొంగిపోవడంతో తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది. ఆ త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏటా సెప్టెంబర్ 17 ను తెలంగాణ ప్రభుత్వం జాతీయ సమైక్యతా దినంగా, కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ విమోచన దినంగా జరుపుకుంటోంది. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, ఈవో వెంకటేశం, పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విమోచన దినం వందే మాతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం

**వాస్తవ తెలంగాణ న్యూస్ మంచిర్యాల జిల్లా** తెలంగాణవిమోచనదినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా బిజెపి సీనియర్ నాయకులు తులా మధుసూదన్ రావు ఆధ్వర్యంలో, పట్టణంలోని విద్యానగర్ కాలనీ యందు బోలో గణేష్ మండలి ముందట జాతీయ జెండా ఆవిష్కరించి, వందేమాతర గీతం ఆలపిస్తూ, స్వాతంత్ర పోరాట ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన, గణేష్ మండలి ఏర్పాట్లు లో, దేశంలోనే ఉద్యమం సృష్టించిన బాలగంగాధర్ తిల ఫోటోని ఏర్పాటు చేయడం తో పాటు, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు కార్యక్రమానికి సైతం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తులామధుసూదన్ రావు మాట్లాడుతూ, హైదరాబాద్ సంస్థానానికి స్వతంత్రం వచ్చిన రోజు ఈ సెప్టెంబర్ 17 ని జాతీయ జెండాల ఆవిష్కరణతో ఘనంగా నిర్వహించుకోవడం మన ఆత్మ గౌరవానికి ప్రత్యేకగా నిలుస్తుందని అన్నారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితం ఆనాటి భారత దేశ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో సైనిక చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైనటువంటి రోజుగా సెప్టెంబర్ 17 ని, తెలంగాణ విమోచన దినోత్సవంగా భారతీయ జనతా పార్టీ వివిధ కార్యక్రమాల నిర్వహిస్తానని అన్నారు. అదేవిధంగా అన్ని గణేష్ మండలి ముందు ఈరోజు జాతీయ జెండాలు ఆవిష్కరిస్తూ గణేష్ మండలా ఏర్పాటు కోసం ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో బాలగంగాధర్ తిలక్ ఇండ్ల లో జరుపుకునే గణేష్ పండుగలు ముఖ్య గూడెంలోకి తీసుకొచ్చి ప్రజలలో కుల మతాలకతీతంగా జాతీయ భావాన్ని ఐక్యతను పెంపొందింపజేసి ప్రజలందరినీ జాతీయ ఉద్యమం వైపు మరల్చడంలో, ప్రధానమైన భూమిక పాటించిందని, అందువల్ల ఖచ్చితంగా హిందువులందరూ జాతీయ భవంతో బాలగంగాధర్ స్ఫూర్తిగా, వారి



చిత్రపటాన్ని అన్ని గణేష్ మండల్లో ఏర్పాటు చేసుకోవాలని హిందూ సమాజం పిలుపునివ్వడం జరిగింది ఆ సందర్భంగా విజయనగర్ బాల గణేష్ మండల్లో వారి చిత్రం పట్టాను ఏర్పాటు చేసుకున్న జరిగిందని అన్నారు. ఈరోజు మరో ముఖ్యమైన రోజు అయినటువంటి మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఘనంగా పిల్లలతో కలిసి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మూడు సార్లు ఈ దేశ ప్రధానమంత్రిగా, దేశంలోనే అత్యధిక కాలం పదవిలో కొనసాగించిన నాయకుడిగా రికార్డ్ సృష్టించిన నరేంద్ర మోడీ , ఆయురారోగ్యాలతో మరిన్ని రోజులు దేశాన్ని పరిపాలించే శక్తిని ఇవ్వాలని ఈరోజు కచ్చితంగా ప్రతి ఇంటిలో జ్యోతిని వెలిగించి వారికోసం భగవంతుని ప్రార్థించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మున్నారాజ సిసోడియా, తులామధుసూదన్ రావు, సుధాకర్, గందె శ్రీనివాస్, వొట్నాల సత్యనారాయణ, రమేష్, రమ, రమేష్ రెడ్డి, నలంద పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయులు, ఆ ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# గోల్కొండ కోట నుంచి బీసీ రాజ్యాధికార యాత్రకు శ్రీకారం

## తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం

## భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, బీసీ వర్గాల ప్రతినిధులు



**మియాపూర్, సెప్టెంబర్ 17 (వాస్తవ తెలంగాణ):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్రకు చారిత్రాత్మక గోల్కొండ కోట నుంచి శ్రీకారం చుట్టారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గోల్కొండ కోటపై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి బీసీ రాజ్యాధికార యాత్రలో తొలి అడుగు వేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ వర్గాల ప్రతినిధులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో గోల్కొండ పరిసరాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం, అధికారంలో భాగస్వామ్యం కల్పించాలనే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో యాత్రను నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. బీసీ వర్గాల హక్కులు, రాజకీయ భాగస్వామ్యం, రాజ్యాధికార సాధన వంటి అంశాలపై యాత్రలో ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.గోల్కొండ కోట నుంచి ప్రారంభమైన ఈ యాత్రను పార్టీ శ్రేణులు బీసీ రాజ్యాధికార సాధన దిశగా తొలి అడుగుగా అభివర్ణించాయి. గోల్కొండలో పడిన తొలి అడుగు...బీసీ రాజ్యాధికారం వైపు సాగుతున్న అడుగు!

# దివ్యాంగులు ఎవరికీ తీసిపోరు

## ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి ఎంపీ రఘునందన్‌రావు




**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్, టౌన్ :**–దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గత ఆరు నెలల్లో 461 మంది దివ్యాంగులను గుర్తించి 850 సహాయ పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన అంతర్జాతీయ క్రీడల్లో దివ్యాంగ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి భారత్‌కు 39 పతకాలు సాధించారని పేర్కొన్నారు. దివ్యాంగులు ఎవరికీ తక్కువ కాదని, తమలోని ప్రతిభను గుర్తించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా, స్వయం ఆధారితంగా జీవించేలా అవసరమైన సహాయాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అడ్డంకులు లేని, సమగ్ర సమాజ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.అనంతరం కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. సహాయ పరికరాల పంపిణీతో దివ్యాంగుల చలనశీలత, వినికిడి సామర్థ్యం మెరుగుపడటంతో పాటు దైనందిన కార్యకలాపాల్లో స్వయం ఆధారితత పెరుగుతుందని తెలిపారు. ఈ పరికరాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులు హామీలను వెంటనే తీర్చాలి



**వాస్తవ తెలంగాణాడైలీ న్యూస్/..** ఉద్యమకారుల ఫోరమ్ డిమాండ్ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఇవాళ మేడ్చల్ జిల్లాలోని అల్వాల్ దీక్షా శిభిరం వద్ద రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి, మాజీ కార్పోరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ, నాడు తెలంగాణ కోసం ఉద్యమాలు చేసి సాదించుకున్న తెలంగాణాలో ఉద్యమకారుల కు న్యాయం జరగలేదని, పస్తులు ఉండి ఉన్న ఆస్తులు పోగొట్టుకున్న వారెందరో ఉన్నారని వారి ఆకలి బాధలు ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తెరుగాలని అన్నారు.అంతేకాదు వయసుతో సంబంధం లేకుండా ఉద్యమం లో పాల్గొని అసువులు బాసిన వారికి ఈ ప్రభుత్వం ఆసుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకుచ్చిన హామీలు అమలు చేయాలని,కాలయాపన చేస్తూ నిరాశకు గురిచేయవద్దని, వందల ఎకరాల స్థలం ఉన్ననూ పొంతన లేని సాకులతొ దాటవేస్థే మళ్లీ ఉద్యమం తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు.ఆలస్యం చేసినట్టయితే అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయం పై ప్రభుత్వం ను నిలదీస్తామని, అన్నారు. హైదరాబాదు లో తెలంగాణ ఉద్యమం లేసన్నప్పుడు అల్వాల్ ప్రజలు ఉద్యమ సత్తా ఎందో కళ్ళకు కట్టినట్టుగా చూపించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం నోటితో ఒకటి చెప్తూ నొసటితో మరొకటి చేస్తుందని జెఎసి నాయకులు సురేందర్ రెడ్డి అన్నారు. ఉద్యమంలో కేసులు కలిగిన వారినే పరిగణలోకి తీసుకుంటామన్న ప్రతిపాదన విరమించి, పోలీసుల దగ్గర ఉన్న సమాచారాన్ని సేకరించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ,డోలి సుధీర్, అనిల్, సంతోష్,రషీద్, వీరస్వామి,మల్లేష్,నిర్మల్ జెఎసి చైర్మన్ సామ కిరణ్ కుమార్ రెడ్డి, పరమేశ్వర్,దొమ్మాటి కిరణ్, కీర్తి శ్రీనివాస,ముత్యాలు, నర్సింహా, రామయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్‌లో రెవెన్యూ, అటవీ శాఖల సంయుక్త భూ సర్వే

**చేగుంట వాస్తవ తెలంగాణ 17.09.2026** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో గురువారం రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సంయుక్తంగా భూ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సంబంధిత భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూముల హద్దులను గుర్తించారు. భూ వివరాలు, సరిహద్దులను నిర్ధారించేందుకు అందుబాటులో ఉన్న రెవెన్యూ, అటవీ శాఖల రికార్డులను పరిశీలించారు. సర్వేలో గుర్తించిన వివరాలను నమోదు చేసుకున్నారు. భూముల స్థితిగతులు, హద్దులపై స్పష్టత తీసుకురావడం, రికార్డులను సమగ్రంగా పరిశీలించడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించారు. సంయుక్తంగా నిర్వహించిన ఈ సర్వే ద్వారా భూ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత రికార్డులతో సరిపోల్చే ప్రక్రియ చేపట్టారు. కార్యక్రమంలో చేగుంట ఎంఆర్వో, అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమైక్యతే దేశ బలం త్యాగాల స్ఫూర్తిని భావితరాలకు చాటాలి మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్‌రెడ్డి

**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్ :–** ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, భిన్న సంస్కృతుల మధ్య సామరస్యమే దేశ సమైక్యతకు బలమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం.పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా గురువారం మెదక్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్య స్వేచ్ఛ కోసం సాగించిన పోరాటం, యోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాచరిక వ్యవస్థ నుంచి



ప్రజాస్వామ్య పాలన వైపు తెలంగాణ సమాజం సాగించిన ప్రయాణం చారిత్రకమైందని పేర్కొన్నారు.భిన్నత్వంలో ఏకత్వం భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు అని పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. సమైక్యత అనేది కేవలం భౌగోళిక సరిహద్దుల కలయిక కాదని.. ప్రజల మనసులు కలవడమే నిజమైన ఐక్యత అని పేర్కొన్నారు. మతాలు, కులాలు, ప్రాంతాలు, సంస్కృతులకు అతీతంగా పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని సూచించారు.దేశ ఏకీకరణలో మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ తదితరుల పాత్రను ఆమె గుర్తుచేశారు. వారి స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్‌గౌడ్, మాజీ జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ ఎం.లావణ్యరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్ జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు ఎం.అంజగౌడ్, సీహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో 3వ రోజు పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడు

## విఘ్నాలను తొలగించి సకల శుభాలను ప్రసాదించు బొజ్జ గణపయ్య



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో బుధవారం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వర స్వామివారికి మూడో రోజు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పుష్పార్చనలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణనాథునికి విశేష పూజలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు భక్తి పారవశ్యంతో పూజల్లో పాల్గొన్నారువిఘ్నేశ్వరుడు తమ జీవితాల్లోని విఘ్నాలను తొలగించి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే తొలి ప్రాధాన్యం

## అభివృద్ధిలో మెదక్‌ను ముందుకు తీసుకెళ్తాం. ప్రజాపాలన దినోత్సవంలో మంత్రి వివేక్ వెంకటస్వామి.

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి :-** ఃప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికే ప్రజా ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తోందని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సెప్టెంబరు 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై ప్రజాపాలనకు నాంది పలికి 78 సంవత్సరాలు పూర్తయి 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం కోసం పోరాడిన తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులు, అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి తదితరుల పోరాటాలను గుర్తుచేశారు. 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు.

**48 గంటల్లోనే సంక్షేమ పథకాలకు శ్రీకారం.** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే అభయహస్తం హామీల అమలుకు శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.

**మహిళలకు రూ.171 కోట్ల ప్రయోజనం.** మహాలక్ష్మి పథకం ద్వారా మెదక్ జిల్లాలో మహిళలకు ఇప్పటి వరకు 4.73 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు కల్పించామని తెలిపారు. దీని ద్వారా రూ.171.04 కోట్ల ప్రయోజనం చేకూరిందన్నారు. గృహజ్యోతి కింద 1,29,756 మంది వినియోగదారులకు 200 యూనిట్ల వరకు జీరో బిల్లులు జారీ చేసి రూ.113.80 కోట్ల సబ్సిడీ అందించినట్లు వెల్లడించారు.

**రైతులకు రూ.222.69 కోట్ల సాయం.** రైతు భరోసా కింద వానాకాలం-2026లో జిల్లాలో 2,66,674 మంది రైతుల ఖాతాల్లో రూ.222.69 కోట్లు జమ చేసినట్లు మంత్రి తెలిపారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయంగా కంది, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, ఆముదం, కూరగాయలు, ఆయిల్‌పామ్ తదితర పంటలను 28,933 ఎకరాల్లో సాగు చేసినట్లు చెప్పారు.

**ధాన్యం కొనుగోళ్లకు రూ.1,116 కోట్లు.** యాసంగి 2025--26 సీజన్‌లో 1,00,344 మంది రైతుల నుంచి 4,25,305 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.1,116.06 కోట్లు చెల్లించినట్లు మంత్రి వెల్లడించారు.

**ఆరోగ్యశ్రీతో 40 వేల మందికి వైద్యం.** రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో మెదక్ జిల్లాలో 40,351 మంది



పేదలు వైద్య సేవలు పొందారని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.114.07 కోట్లు ఖర్చు చేసిందన్నారు. మెదక్‌లో మెడికల్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసి వాటి భవనాల నిర్మాణానికి వరుసగా రూ.180 కోట్లు, రూ.26 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.

**విద్యకు ప్రాధాన్యం.** జిల్లాలో రెండు తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను మంజూరు చేసి వాటి నిర్మాణానికి సుమారు రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రామాయంపేటలో 20 ఎకరాల్లో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో 2,500 మంది విద్యార్థులకు వసతి కల్పించనున్నట్లు వివరించారు.

**9,682 ఇళ్లకు మంజూరు.** ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి, రెండో విడతల్లో జిల్లాకు 9,682 ఇళ్లు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. రూ.484.10 కోట్ల బడ్జెట్ కేటాయించగా.. నిర్మాణ పురోగతి ఆధారంగా 6,483 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.177.08 కోట్లు జమ చేసినట్లు చెప్పారు.

**రూ.500కే గ్యాస్.. ఉచిత సన్నబియ్యం** జిల్లాలో 1,27,040 మంది వినియోగదారులకు రూ.500 చొప్పున 8,64,388 ఎల్పీజీ సిలిండర్లు అందించినట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం రూ.26.14 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం భరించిందన్నారు. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలకు 2,42,353 కుటుంబాలకు 15,033 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 28,582 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి 1,06,448 మంది కొత్త సభ్యులను చేర్చినట్లు తెలిపారు.

**మహిళా సంఘాలకు అండ.** ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి 150 యూనిట్లకు రూ.4.50 కోట్ల రుణ లక్ష్యం నిర్దేశించగా.. ఇప్పటి వరకు 55 యూనిట్లకు రూ.1.31 కోట్ల రుణాలు అందించినట్లు వివరించారు.

**గ్రామీణాభివృద్ధికి రూ.98.51 కోట్లు.** ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 1,086 పనులకు రూ.98.51 కోట్లు మంజూరు కాగా 271 పనులు పూర్తయ్యాయని, 438 పనులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. ఎస్‌డీఎఫ్ కింద 219 అభివృద్ధి పనులు మంజూరు కాగా 42 పూర్తయ్యాయని చెప్పారు.

**అన్ని రంగాల్లో అభివృద్ధి.** విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, మహిళా--శిశు సంక్షేమం, మౌలిక వసతుల రంగాల్లో మెదక్ జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్న అధికారులు,

ప్రజాప్రతినిధులు, సిబ్బందిని అభినందించారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమాసింగ్, ఎస్పీ శ్రీనివాసరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ కాలనీల అధ్యక్షులు...



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పద్మానగర్ ఫేజ్--2 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మూడో రోజు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బీఆర్ఎస్ స్థానిక డివిజన్ , పద్మానగర్ ఫేస్--2 అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ కుటుంబ సమేతంగా పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. వినాయక ఉత్సవాలు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతను పెంపొందించే ఆధ్యాత్మిక కార్యక్రమాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తూ కాలనీల్లో సోదరభావాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని కోరారు. ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని పలు కాలనీల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సతిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్‌చారి, వెంకటేష్, సంజీవయ్యనగర్ అధ్యక్షుడు యాదగిరి, జూలూరి విజయ్, రామకృష్ణానగర్ అధ్యక్షుడు రమేష్, శ్రీరామ్‌నగర్ ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, అంబేద్కర్‌నగర్ అధ్యక్షుడు దిలీప్, నజీర్, ద్వారకానగర్‌కు చెందిన అంజనేయులు తదితరులు పాల్గొన్నారు. పద్మానగర్ ఫేస్--2కు చెందిన భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్‌జైన్, మల్లారెడ్డి, దుర్గారెడ్డి, గణేష్, వీరేష్, శోభన్, నాగ, నరసింహ, రాజన్న తదితరులతో పాటు బాపునగర్ అధ్యక్షుడు జగదీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దయానంద్ హాజరయ్యారు. పూజ అనంతరం వివిధ కాలనీల నుంచి వచ్చిన నాయకులు, ప్రతినిధులను దేవరకొండ శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వినాయకుడి నామస్మరణతో మండపం పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో పద్మ నగర్ ఫేస్ 1 సత్తిరెడ్డి, సంజీవయ్య నగర్ యాదగిరి, జూలూరి విజయ్, రామకృష్ణ నగర్ రమేష్, శ్రీరామ్ నగర్ సతీష్ రెడ్డి, చెరుకుపల్లి కాలనీ కిషోర్ చారి, వెంకటేష్, అంబేద్కర్ నగర్ దిలీప్, నజీర్, ద్వారకా నగర్ ఆంజనేయులు, పద్మా నగర్ ఫేస్ 2 భాస్కర్ గౌడ్, శ్రీనివాస్, జాన్, మల్లారెడ్డి, దుర్గా రెడ్డి, గణేష్, వీరేష్ ,శోబన్, నాగ,నరసింహ, రాజన్న, బాపునగర్ జగదీష్ గౌడ్, దయానంద్ పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** షాపూర్‌నగర్‌లోని హెచ్ఎంటీ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ సొసైటీ కమ్యూనిటీ హాల్‌లో వినాయక నవరాత్రుల సందర్భంగా గురువారం భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయకుని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి, క్రమబద్ధంగా అన్నప్రసాదాన్ని అందించారు. అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులకు, అన్నదాతలకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ అన్నదాన కార్యక్రమానికి ముందొచ్చి మేము వినాయకుని యొక్క కృపకు ముందుంటామని అన్న ప్రసాదం పెట్టడం జరిగింది.. అన్న ప్రసాదం దాతలు, రాంబాటి, పరుశురాం, ఏకాంబరం గుప్త, భవాని జువెలర్స్, సజన్‌లాల్ బాటి, అన్నదాతలుగా సహకరించారు.. వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ వినాయకుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు..భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని చాటుతున్న నిర్వాహకులను స్థానికులు అభినందించారు.

## మంజీర నది బఫర్ జోన్లో కొలతలు...అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వ్యవసాయేతర పనులకు అనుమతి లేదు



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 17** మంజీర నది పరివాహక ప్రాంత పరిరక్షణలో భాగంగా శివంపేట గ్రామ శివారులో బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు నీటి పారుదల శాఖ అదికారులు చెక్ పెట్టారు. శివంపేట గ్రామ శివారులోని 207 సర్వే నంబరులో సర్వే చేపట్టి భూముల కొలతలు తీసి బఫర్ జోన్ పరిధిని గుర్తించి మార్కింగ్ చేశారు. నీటి పారుదల శాఖ ఏఈఈ రోహిత్ అధ్వర్యంలో రెవెన్యూ గిర్దావర్ ప్రమోద్ కుమార్, మండల సర్వేయర్ సునీతలు సర్వే చేపట్టారు. నది ప్రాంతం నుంచి 100 మీటర్ల పరిధి వరకు ఎలాం టి నిర్మాణాలు చేపట్టరాదని, వ్యవసాయేతర కార్యకలాపాలు నిర్వహించరాదని అధికారులు స్పష్టం చేశారు. బఫర్ జోన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. 207 సర్వే నంబరు మీదుగా మ జీర నదిలోకి వెళ్లేందుకు నక్షబాట దారి వదలాలని గ్రామానికి చెందిన రైతులు గత కొంతకాలంగా అదికారులను కోరుతున్నారు. రైతులు తమ వద్ద ఉన్న నకబాట భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు చూపించారు. వాటి ఆధారంగా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి బఫర్ జోన్ పరిధిని నిర్ధారించారు. భవిష్యత్తులో నది పరిసర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు, ఇతర అనుమతిలేని కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా అధికారులు ఈ సర్వే చేపట్టారు. నది పరిసర ప్రాంతాల రక్షణతో పాటు రైతుల భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కావడానికి ఈ సర్వే దోహదపడుతు ందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సర్వేశు సహకరించిన నీటి పారుదల, రెవెన్యూ అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ పాపయ్య రైతులు అలీం. సొల్కంపల్లి సంతోష్ కుమార్, మిరియాల మల్లేశం, పుల్లని పోచయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## పొద్దుటూరులో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

### ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం : బొల్లారం వెంకట్ రెడ్డి



**శంకర్‌పల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్‌పల్లి మండలం పొద్దుటూరు గ్రామంలో గురువారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీనరసింహ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రజాప్రతినిధులు, అధికారుల ప్రధాన బాధ్యత అని వెంకట్ రెడ్డి అన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజాపాలన స్ఫూర్తితో ముందుకు సాగితే గ్రామాలు మరింత ప్రగతి సాధిస్తాయని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏ. నరేందర్ రెడ్డి, శ్వేత, మై మాధవ్, బి. సింహం రాజు, కే. రమాదేవి, కే. తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కే. శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బి. వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు కే. జంగారెడ్డి, బి. సాయిలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు అశోక్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు యువజన సంఘాల సభ్యులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని ప్రజాపాలన దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# డిజెఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి దామోదర



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా లో దళిత జర్నలిస్టుల ఫోరం డిజెఫ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను మంత్రి దామోదర రాజనర్సింహ ఆవిష్కరించారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిజెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని కలిసి మహాసభలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహాసభల లక్ష్యాలు, నిర్వహణ, డిమాండ్లను మంత్రికి వివరించారు. పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్‌లోని పిఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.దళిత జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం మహాసభల్లో పలు తీర్మానాలు చేయనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. దళిత జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, అర్హులందరికీ అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ఉచిత విద్య, కుటుంబ సభ్యులకు పరిమితి లేని వైద్య సదుపాయం, ఉచిత బస్, రైలు పాసులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అభయహస్తం కింద రూ. 12 లక్షలు, అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, నిరుద్యోగభృతిగా నెలకు రూ. 15 వేలు అందించాలని కోరారు. సీనియర్ దళిత జర్నలిస్టులకు నామినేటెడ్ పదవులతో పాటు ప్రెస్ అకాడమీ చైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు, మేధావులు, ప్రజా సంఘాలు సహకరించాలని డిజెఫ్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో డిజెఫ్ సలహాదారు మీనంపల్లి కిషన్ రావు, జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, జిల్లా ఉపాధ్యక్షుడు దానం మోహన్, కోశాధికారి ఎర్రోళ్ల సంపత్ కుమార్, హెచ్. దాసు తదితరులు పాల్గొన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**( వాస్తవ తెలంగాణ టేక్మాల్ )** మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం పూనస్కరించుకొని పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అరవింద్ కుమార్, జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది తహసీల్దార్ కార్యాలయం వద్ద తులసి రామ్ ,జాతీయ జెండా ఎగరడం జరిగింది ఎంపీడీవో కార్యాలయం వద్ద సత్యనారాయణ, వ్యవసాయ కేంద్రం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఏ ఈ ఓ రాంప్రసాద్, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకం ఎగరవేసిన గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, ఉప సర్పంచ్ మేకల కాడిశంకరయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేసిన డాక్టర్ హర్షిత , వైద్య సిబ్బంది , ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీసు, రవాణా, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులతో రోడ్డు భద్రతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రహదారులపై పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రమాదాలకు కారణమవుతున్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. బ్లాక్‌స్పాట్లను గుర్తించి అక్కడ సూచిక బోర్డులు, హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాలను అతివేగంగా నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని కోరారు. ఈసమావేశంలో పోలీసు, రవాణా, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాబోయే రెండేళ్లలో వైద్య రంగంలో దేశంలోనే అగ్రస్థానంలో సంగారెడ్డి మెడికల్ కళాశాల : మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి, వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ సెప్టెంబర్ 17:** రాబోయే రెండేళ్లలో సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలను వైద్య విద్య, వైద్య సేవలు, మౌలిక వసతుల పరంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి మెడికల్ కళాశాల ప్రాంగణంలో హెటిరో ఫౌండేషన్ సౌజన్యంతో రూ. 1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన బాస్కెట్‌బాల్, క్రికెట్, కబడ్డీ కోర్టులు, ఓపెన్ క్రికెట్ గ్రౌండ్‌ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం వైద్య విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన విద్యార్థుల ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. వైద్య విద్యార్థులు ,చదువులో మంచి ర్యాంకులు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే వైద్యం, విద్య, సాధికారత, సామాజిక భద్రత వంటి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన వైద్య సదుపాయాలతో ఆసుపత్రుల నిర్మాణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. సుమారు రూ. 500 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలు కలిగిన ఆసుపత్రుల నిర్మాణం చేపట్టినట్లు




తెలిపారు. మెరుగైన వైద్య సేవలు, ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తెలంగాణను వైద్య రంగంలో దేశంలోనే ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులో వైద్యులుగా ఉన్నత స్థాయికి ఎదిగినప్పటికీ సమాజం పట్ల బాధ్యతను మరువరాదని మంత్రి అన్నారు. చదువుతో పాటు క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వాలు, నాయకత్వాలు శాశ్వతం కావని, ప్రజలకు నిరంతరం సేవలందించేలా వ్యవస్థలను బలోపేతం చేయడమే ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. వైద్య విద్య పూర్తయిన అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విద్యార్థులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావచ్చని, సమాజ సేవ ద్వారా మంచి గుర్తింపు పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ,సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను మంత్రి పంపిణీ చేశారు. సి.ఎస్.ఆర్ (జూ=) నిధుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 700 మంది రోగులకు నెలకు ఒక కిట్ చొప్పున వరుసగా 6 నెలల పాటు ఉచితంగా పోషకాహార కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు . క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు, ఇతర సంస్థల సహకారం అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాశరావు, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, హెటిరో ఫౌండేషన్ ప్రతినిధి సుధాకర్, మెడికల్ కళాశాల విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివంపేటలో ఎస్ఐఆర్ అభ్యంతరాల పరిశీలన హాజరైన ఎంపీడీవో శంకర్



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 17** చౌటకూర్ మండలం శివంపేట గ్రామంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా వచ్చిన అభ్యంతరాల పరిశీలనను అధికారులు వేగవంతం చేశారు. గ్రామంలోని మూడు పోలింగ్ స్టేషన్లలో మొత్తం 2,311 మంది ఓటర్లు ఉండగా, 807 అభ్యంతరాలు నమోదయ్యాయని ఎంపీడీవో శంకర్ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పోలింగ్ స్టేషన్ 273లో నమోదైన 218 అభ్యంతరాలకు సంబంధించి ఓటర్ల నోటీసులు, వారు సమర్పించిన ఆధారాలను అధికారులు పరిశీలించారు. ఇప్పటి వరకు 180 మంది ఓటర్లకు సంబంధించిన నోటటీసులను ఆధారాలతో పరిశీలించిన అనంతరం ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఓటర్ల వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రక్రియను కొనసాగిస్తున్నామన్నారు. 274, 275 పోలింగ్ స్టేషన్లలో ఎస్ఐఆర్ సవరణ కార్యక్రమం ఈ నెల 18, 19వ తేదీల్లో కొనసాగుతుందన్నారు. ఓటర్లు తమ వద్ద ఉన్న ఆధారాలతో హాజరై ప్రక్రియకు సహకరించాలని కోరారు. ఓటర్ల అభ్యంతరాల పరిష్కారంలో భాగం గా ప్రతీ ధరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి ఆన్లైన్ నమోదు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ గిర్దావర్ ప్రమోద్ కుమార్. ఎస్ఐఆర్ పర్యవేక్షకులు నాయికోటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్. బీఎల్వోలు అనుష. షహేదా సుల్తానా, మల్లేశం, సర్పంచ్ కొత్తగడి సంధ్యారాణిమల్లికార్జున్ గౌడ్, జీపీవో ప్రవీణ్ కుమార్, ధన్రాజ్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు – అన్నప్రసాద నిర్వహణ కోసం రూ 50,000 అందజేసిన గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వకర్మ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా నిర్వహించే అన్నప్రసాద నిర్వహణ కోసం గోవర్ధన్ రెడ్డి రూ. 50,000 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కత్తుల రమేష్,సురభి కుమార్ గౌడ్, నాయకులు పడమటి లక్ష్మారెడ్డి, వెంకట్రాంరెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కాసోజి రవీంద్ర చారి, సభ్యులు వి. లక్ష్మణ్ చారి, రమేష్ చారి, అశోక్ చారి, ఆంజనేయులు చారి,సత్యనారాయణ చారి, భాస్కర్ చారి,దామోదర్ చారి, నరసింహ చారి, కృష్ణ చారి, రామచందర్ చారి, సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంభక్తిశ్రద్ధలతో 3వ రోజు పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడు తొలగించి సకల శుభాలను ప్రసాదించు బొజ్జ గణపయ్యా



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వర స్వామివారికి మూడో రోజు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పుష్పార్చనలు నిర్వహించారు. 'వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గణనాథునికి విశేష పూజలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు భక్తి పారవశ్యంతో పూజల్లో పాల్గొన్నారు.విఘ్నేశ్వరుడు తమ జీవితాల్లోని విఘ్నాలను తొలగించి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

-మేడ్చల్ మున్సిపాలిటీ భాజపా అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్

-మేడ్చల్ లో జాతీయ జెండా ఆవిష్కరణ



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి సెప్టెంబర్ 17:-** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గురువారం నాడు మేడ్చల్ లో మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ...నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి పొందిన సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని ఈసందర్భంగా వారు డిమాండ్ చేశారు.హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ను గుర్తు చేసుకుంటూ ధన్యవాదములు తెలిపారు.శ్రీమద్విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని విశ్వకర్మ పంచ కులాలకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం 7 గంటలకు ప్రతి కుటుంబం ఒక దీపం వెలిగించి మోదీకి ఆశీస్సులు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కోశాధికారి లవంగ శ్రీకాంత్,మేడ్చల్ రూరల్ జిల్లా బీజెవైఎం అధ్యక్షులు రాగం అర్జున్,సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి,డీ.వీ.మోహన్ రావు,చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి,ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి,కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి,నాయకులు వంశీ రెడ్డి,గోపు నాగరాజు,మహిళా నాయకులు జంగం అనిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే పోలీసుల బాధ్యత జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన రోజని ఎస్పీ పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పాలన, ప్రజల భాగస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం వంటి విలువలను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులను సత్వరం స్వీకరించి నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రజల సహకారంతో నేరాలను నియంత్రించి శాంతిభద్రతలను సమర్థంగా కాపాడవచ్చన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సిబ్బందికి సూచించారు.ఈకార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్నకుమార్, సుభాష్ చంద్రబోస్, సీఐలు సందీప్‌రెడ్డి, కృష్ణమూర్తి, రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘట్కేసర్ సర్కిల్ డి సి అధ్వర్యం లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం..



**ఉవ్పల్ జోనల్ వాన్తవ తెలంగాణ న్యూన్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘట్కేసర్ సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ మేడమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన, ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు మరియు సిబ్బంది తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్కిల్ లోనీ పలు విభాగాల అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలిసంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గురువారం సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశసమైక్యతనుసార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారుదేశ ఐక్యత, సమగ్రత కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అని, కుల, మత, ప్రాంత, భాషలకు అతీతంగా ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.తెలంగాణ సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మాజీ జేపీటీసీ కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, చక్రపాణి , రామప్ప కౌన్సిలర్ లు సర్పంచ్ లు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.









## చర్లపల్లి డివిజన్ కాలనీ ల వెల్ఫర్ అసోసియేషన్ సమావేశం...




ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ కాలనీ ల వెల్ఫర్ అసోసియేషన్ ఏర్పాటు సమావేశం తేదీ: 17-09-2026 చెర్లపల్లి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అభివృద్ధి, సంక్షేమం మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసం చర్లపల్లి డివిజన్ కాలనీ ల వెల్ఫర్ అసోసియేషన్ ఏర్పాటు చేయడానికి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు కాలనీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై, కాలనీల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు భవిష్యత్తు కార్యాచరణపై సమగ్రంగా చర్చించడం జరిగింది. అదేవిధంగా పిల్లల కోసం ఆటలు, పాటలు, డాన్స్ మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారి ప్రతిభను ప్రోత్సహించడం, కాలనీలలో స్నేహభావం మరియు ఐక్యతను పెంపొందించడం గురించి కూడా సమావేశంలో చర్చించడం జరిగింది.

నాయకత్వం అధ్యక్షులు: చనమోలు వరప్రసాద్ కార్యదర్శి: వీ. మల్లేష్ అన్ని కాలనీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, ఐక్యతతో సమస్యల పరిష్కారం -- సమిష్టి కృషితో అభివృద్ధి సాధించడంతో పాటు, పిల్లలు మరియు యువతలో ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలను నిర్వహించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని నిర్ణయించడం జరిగింది. తదుపరి కార్యాచరణ వచ్చే ఆదివారం జరిగే సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ, కమిటీ నిర్మాణం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పిల్లలు మరియు యువత కోసం సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై తదుపరి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. లిలి“అన్ని కాలనీలు -- ఒకే వేదిక ఐక్యతే మన బలం -- అభివృద్ధే మన లక్ష్యం”లిలి అని కమిటీ సభ్యులు తెలిపారు.

## 5లక్షల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులకు పట్టుబడ్డ కీసర పోలీసులు..

-గత కొంతా కాలంగా పోలీసులు వేధిస్తున్నరన్నా బాధితులు

**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ కీసర పోలీస్ స్టేషన్ లో రేషన్ బియ్యం కేసులో నిందితులకు బెయిల్ ఇప్పించేందుకు రూ. 10 లక్షలు లంచం డిమాండ్ చేసిన కీసర సీఐ అంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డిపై ఏసీబీ అధికారులు దాడి చేశారు. కీసర చెరువు వద్ద రూ. 5 లక్షలు లంచం తీసుకుంటున్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.రేషన్ బియ్యం కేసులో నిందితుల నుంచి కొంతకాలంగా లంచం డిమాండ్ చేస్తూ ఇబ్బందులకు గురిచేశారని బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. కేసులో బెయిల్ కోసం రూ. 10 లక్షలు డిమాండ్ చేయడంతో ముందస్తు సమాచారంతో ఏసీబీ అధికారులు పథకం ప్రకారం కీసర చెరువు వద్ద వినాయక నిమజ్జనం డ్యూటీలో ఉన్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి రూ. 5 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అధికారులను గమనించిన ఎస్ఐ అక్కడి నుంచి పరుగులు తీసినట్లు సమాచారం. లంచం ఇవ్వాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని, అంతేకాకుండా బిర్యానీలు, కూల్‌డ్రింక్స్ తీసుకురావాలని కూడా వేధించారని బాధితుడు ఆరోపించాడు. ఈ ఘటనపై ఏసీబీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.




## భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించినా ఈగ శ్వేతా రాజు పాల్గొన్నా ముప్పా రామారావు



**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ దమ్మాయిగూడ 4వ డివిజన్‌లోని బండ్లగూడ గ్రామంలో భూగర్భ డ్రైనేజీ పనులను మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముప్ప రామారావు, సురకంటి శ్రీకాంత్ రెడ్డి, జి. యాదగిరి గౌడ్, దిలీప్ కుమార్, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, వి. వెంకటేష్, గోవింద్ సింగ్, ఎండి. గౌస్, శ్రీనివాస్, ఈగ రాజు, బి. యాదగిరి, పి. విజయ్ కుమార్, ఓజల్, బాలమణి మరియు స్థానిక నివాసితులు పాల్గొన్నారు. పనుల వివరాలు: వెడల్పు: 1 అడుగు ్ల పొడవు: 60 మీటర్లు ్ల అంచనా వ్యయం: ?3.5 లక్షలు తో దమ్మాయిగూడ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించారు.